# 31

# మహిమగల భవిష్యత్తు రాబోతుందని సూచన

## (యెషయా 32)

అన్ని చోట్లలో మనం చూస్తున్నట్లుగా (31:1-9 చూడు), గత అధ్యాయాల్లో శ్రమ శ్రమ అని యెషయా ప్రవచించిన విధంగానే త్వరలో మహిమగల భవిష్యత్‌ను గూర్చి సూచిస్తున్నాడు. 32వ అధ్యాయంలో మెస్సీయా ఉద్దేశం తేటతెల్లమయినట్లుగా ఉంది.

### రాజు మరియు నూతన దినము (32:1-8)

ఆలకించుడి, రాజు నీతినిబట్టి రాజ్యపరిపాలన చేయును
అధికారులు న్యాయమునుబట్టి యేలుదురు.
మనుష్యుడు గాలికి మరుగైనచోటువలెను గాలివానకు చాటైన చోటువలెను ఉండును
ఎండినచోట నీళ్లకాలువలవలెను
అలసట పుట్టించు దేశమున గొప్పబండ నీడవలెను ఉండును
చూచువారి కన్నులు మందముగా ఉండవు
వినువారి చెవులు ఆలకించును
చంచలుల మనస్సు జ్ఞానము గ్రహించును
నత్తివారి నాలుక స్పష్టముగా మాటలాడును
మూఢుడు ఇక ఘనుడని యెంచబడడు
కపటి ఉదారుడనబడడు.
మూఢులు మూఢ వాక్కులు పలుకుదురు
భక్తిహీనముగా నడుచుకొందురు
యెహోవానుగూర్చి కాని మాటలాడుచు
ఆకలిగొనినవారి జీవనాధారము తీసికొనుచు
దప్పిగొనినవారికి పానీయము లేకుండ చేయుచు
హృదయపూర్వకముగా పాపము చేయుదురు.
మోసకారి సాధనములును చెడ్డవి
నిరుపేదలు న్యాయవాదన చేసినను
కల్లమాటలతో దీనులను నాశనముచేయుటకు వారు దురాలోచనలు చేయుదురు.
ఘనులు ఘనకార్యములు కల్పించుదురు
వారు ఘనకార్యములనుబట్టి నిలుచుదురు.

"రాజు నీతినిబట్టి రాజ్యపరిపాలన చేయును" (1ఎ వచనం) అంటున్నాడు యెషయా. కొందరు "ఆ రాజును" హిజ్కియాగా భావిస్తారు,[1] మరికొందరు యోషియా అంటారు, అది రాజు ఎలావుంటాడో అనే వారి అవగాహన మీద ఆధారపడియున్నది.[2] కొందరు మెస్సీయకు సంబంధిత రాజు గురించిన సమకాలీన సామంత రాజులను గురించి చెప్పబడిన విషయమంటారు. H. C. Leupold యిలా అంటున్నాడు, "ఇక్కడ పరిపాలన" అనే పదము

ఆ రోజుల్లో ప్రవక్తల్లో పరిచయ పదంగా అలవాటైనది. కాని ఆ మాట ఎంతో విస్తృతమైన పదముగానైనా చెప్పతగింది.[3] అనేకులైతే దీనిని మెస్సీయకు సంబంధించిన వాక్య భాగంగా భావిస్తారు. Jack P. Lewis 32:1–18 భాగాన్ని తన రచనల్లో యిముడ్చుకొంటూ "యెషయా ప్రవచనాల్లో మెస్సీయా కొరకు నిరీక్షణ" అనే గ్రంథాన్ని రచించాడు.[4] Homer Hailey గారు యిలా వ్రాస్తున్నాడు, "ఇక యింతకంటె మించిన దేమిలేదు, ఉండదు ఎందుకంటే అది యేసు క్రీస్తును గురించిన వివరణలోని మెస్సీయాను గూర్చిన నిరీక్షణ వాక్య భాగం స్పష్టంగా చెబుతుంది కాబట్టి."[5]

"అధికారులు న్యాయమును బట్టి ఏలుదురు" అంటూ ప్రవక్త చెబుతున్నాడు (1బి వచనం). మెస్సీయను గూర్చిన వివరణ సరైనది అయినట్లయితే యిక్కడ "ఆ అధికారి" ప్రత్యేకంగా రాజు కుటుంబంనుండి జన్మించనవసరం లేదు కాని "రాజ్యాధిపత్యం" కలిగిన వాడై యుండవచ్చు. క్రైస్తవులనబడిన మనం "రాజులైన యాజక సమూహం" (1 పేతురు 2:9). ఇంకా యిలా అన్నాడు "యేసు క్రీస్తను ఒకని ద్వారానే యేలుదురు" (రోమీయులకు 5:17).

యీ నీతిపరులైన నాయకులను గురించి యెషయా యింకా యిలా అంటున్నాడు, "మనుష్యుడు ... చాటైన చోటువలెను ఉండును" (2 వచనం). ఈ నాయకులు గొప్ప ఆదర్శాలను అనుసరించేవారు, అనేకులకు ఆశీర్వాదకరంగా నిలుస్తారు. పాలస్తీనాలో ఉండే అతి తీవ్రతగల వేడిని పురస్కరించుకొని ఈ ఆశీర్వదాల గురించి ప్రస్తావించుచున్నాడు. J. Alec Motyer గారు "... ఒక్క పండు కూడ చెడిపోని యాపిల్ లేని బుట్టగా అంటూ"[6] ఎంతో నిర్మొహమాటంగా చెబుతున్నాడు.

3 మరియు 4 వచనాలు ఆత్మీయ లోతుల్లోకి వెళ్ళి ఆలోచిస్తే అది దేవుని చిత్తానికి విధేయత చూపవలెనని ప్రబోధిస్తున్నట్లున్నది. Motyer యిలా అంటున్నారు, "గ్రహింపు అనేదాంట్లో నాల్గు విషయాలు ఇమిడియున్నాయి (కళ్ళ) చూపు ద్వారా, (చెవితో) వినుటద్వారా, (మనస్సుతో) గ్రహించుట ద్వారా, మరియు (నాలుక) సంభాషించుట ద్వారా సత్యాన్ని గ్రహించుట."[7]

ఒక "చంచలునికి" ఒక "మూఢునికి" మధ్య ఉన్న తారతమ్యాలు ఈ రెండు వచనాలు వివరిస్తున్నాయి. "చంచలుడు" (*nabal*) అనేవాడికి సిగ్గు ఒగ్గు లేనివాడు వాడికి భక్తి శ్రద్ధలు అసలేవుండవు. ఇక "మూఢుడు" (*ulkilay* అనునది *kilay* అనే పదాన్ని మూలంగా కలిగియుంది) అనే పదం యెషయాలో యీ వాక్య భాగంలోనే కనబడుతుంది. బహు కుతంత్రాలుగలవాడు "ఎలాగైనా సరే తనకు మాత్రం పేరు ప్రతిష్టలు కావాలని కోరుతాడు. ఒక మూఢుని సంగతి వేరే ప్రత్యేకంగా చెప్పే పనిలేదు."[8] ఇట్టి పనికిమాలిన, ఉకృష్ట స్వభావంగలవాడు, తనకేగాక యితరులకు నష్టంచేసేవాడు (6, 7 వచనాలు). "ఘనులు ఘనకార్యములు కల్పించుదురు వారు ఘనకార్యములనుబట్టి నిలుచుదురు" (8 వచనం). 5 మరియు 8 వచనాల్లో చెప్పబడిన "ఘనుడు" అనే పదము *nadib* అనే మూలం నుండి వచ్చింది. దాని అర్థం "ధాతృత్వం, అంగీకార స్వభావం" అని అర్థం. ఈలాంటి వ్యక్తి మరో ప్రక్క దేవుని సేవించగలడు మరో ప్రక్క మానవునికి స్వచ్ఛందంగా పరిచర్య చేయగలడు.[9] పైన వివరించబడిన ముగ్గురు వ్యక్తుల్లో వారి వ్యక్తిగత స్వభావ లక్షణములు ముఖ్యమైనవి.

## నిశ్చింతగల స్త్రీలకు తీర్పును గురించి చెప్పబడింది (32:9–15బి)

ఈ వాక్య భాగం యెరూషలేములోని ఆత్మీయతకు దూరంగా ఉన్న స్త్రీలను ఉద్దేశించి చెప్తుంది (ఆమోసు 4:1–3). ఈ రకమైన సందేశము ప్రవచనాలలో తరచుగా కనబడుతుంది, త్వరలో అకస్మాత్తుగా వచ్చిపడే నాశనం గురించిన సందేశంవున్నది (9–14 వచనాలు) దీనిని వెంబడించి నిరీక్షణ మాటలు నిండుకొనియున్నది (15–20 వచనాలు).

సుఖాసక్తిగల స్త్రీలారా, లేచి నా మాట వినుడి
నిశ్చింతగానున్న కుమార్తెలారా, నా మాట వినుడి.
నిశ్చింతగల స్త్రీలారా, యిక ఒక సంవత్సరమునకు మీకు తొందర కలుగును
ద్రాక్షపంట పోవును పండ్లు ఏరుటకు రావు
సుఖాసక్తిగల కన్యలారా, వణకుడి
నిర్విచారిణులారా, తొందరపడుడి
మీ బట్టలు తీసివేసి దిగంబరులై మీ నడుమున గోనె పట్ట కట్టుకొనుడి
రమ్యమైన పొలము విషయమై ఫలభరితమైన ద్రాక్షా వల్లుల విషయమై
వారు రొమ్ము కొట్టుకొందురు
నా జనుల భూమిలో
ఆనందపురములోని ఆనందగృహములన్నిటిలో ముండ్ల తుప్పలును బలురక్కసి చెట్లును పెరుగును.
పైనుండి మనమీద ఆత్మ కుమ్మరింపబడువరకు
నగరి విడువబడును జనసమూహముగల పట్టణము విడువబడును
కొండయు కాపరుల గోపురమును ఎల్లకాలము గుహలుగా ఉండును
అవి అడవిగాడిదలకు ఇష్టమైన చోట్లుగాను మందలు మేయు భూమిగాను ఉండును.

9వ వచనంలో చెప్పబడిన స్త్రీలు "నిశ్చింతగల" స్త్రీలు "నిశ్చింతగానున్న కుమార్తె"లుగా గుర్తింపబడినారు. 3:16–24లో నిశ్చింతగా ఉన్న కుమార్తెలుగా వారు వివరించబడినారు. ఇక్కడ "నిశ్చింత" (*sha'anan*) అనే పద జాలం అనేక భావాలను వ్యక్తం చేస్తుంది. ఏ పట్టింపు లేనివారు, తలబిరుసుతనంగలవారు, మెడవంచని రకం ప్రజలని.[10] Edward J. Young యిలా అంటున్నాడు, "ఒక దేశపు స్త్రీలు నిజమైన క్షేమాభివృద్ధిని గురించి పట్టించుకోరో ఆ దేశపు పరిస్థితి ఎంతో అదోగతిపాలవుతుంది."[11]

10వ వచనం నుండి 14 వచనంలో "నిశ్చింతగల కుమార్తెలు" ఎలాంటి బాధననుభవిస్తారో ఆ అనుభవం గురించి చెప్పబడింది. యెరూషలేము నాశనం చేయబడింది. వెలగల దుస్తులు ధరించడానికి బదులు గోనెపట్ట కట్టుకుంటారు. ఒకవేళ హిజ్కియా కాలంలోని పరిస్థితులను గురించి యెషయా ప్రస్తావిస్తున్నట్లయితే, అతని మారుమనస్సు పశ్చాత్తాపం వల్ల దేవుడు జోక్యం చేసుకుని ఆ విపత్తును మరల్చి వేసినట్లు గ్రహించగలం. పాపంవల్ల ఈ దేశం పైకివచ్చే శాపం గురించి ద్వితీయోపదేశకాండం 28:15–68లో మోషే ద్వారా పల్కించిన ప్రభువు మాటలు మనకు గుర్తు చేయబడుతున్నాయి.

## న్యాయము అనేది భవిష్య వాగ్దానమై యున్నది (32:13బి–20)

పైనుండి మనమీద ఆత్మ కుమ్మరింపబడేవరకు
నగరి విడువబడును జనసమూహముగల పట్టణము విడువబడును ...

కొండయు కాపరుల గోపురమును ఎల్లకాలము గుహలుగా ఉండును
అవి అడవి గాడిదలకు ఇష్టమైనచోట్లుగాను మందలు మేయు భూమిగాను ఉండును
అరణ్యము ఫలభరితమైన భూమిగాను ఫలభరితమైన భూమి వృక్షవనముగా నుండును.
అప్పుడు న్యాయము అరణ్యములో నివసించును ఫల భరితమైన భూమిలో నీతి దిగును
నీతి సమాధానము కలుగజేయును
నీతివలన నిత్యమును నిమ్మళము నిబ్బరము కలుగును
అప్పుడు నా జనులు విశ్రమ స్థలమునందును ఆశ్రయ స్థానములయందును సుఖకరమైన నివాసముల యందును నివసించెదరు.
అయినను అరణ్యము ధ్వంసమగునప్పుడు వడగండ్లు పడును
పట్టణము నిశ్చయముగా కూలిపోవును.
సమస్త జలములయొద్దను విత్తనములు చల్లుచు ఎద్దులను గాడిదలను తిరుగనిచ్చు మీరు ధన్యులు.

"పైనుండి మనమీద ఆత్మ కుమ్మరింపబడువరకు" (13బి వచనం) అనే మాటలు ఎంతో చలింపజేసేవిగా ఉన్నాయి. యెషయా ప్రత్యేకంగా యిలా చెబుతున్నాడంటారా? అదేమంటే "యాకోబు సంతతికి నడవడి నిమిత్తం క్రొత్త సూత్రాలు యివ్వబడతాయి; నూతన జీవితం జీవించడానికి గల సామర్థ్యం దేవుడు తన ఆత్మ ద్వారా వారికనుగ్రహిస్తాడు"[12] అని. పెంతెకొస్తు దినమున ప్రభువు ఆత్మ కుమ్మరింపబడుతుందన్న దాన్ని గురించి అతడు ప్రస్తావించుచున్నాడని చెబుతున్నాడంటారా? (అపొస్తలుల కార్యములు 2; యోవేలు 2:28-32)?[13] ఒకడు వితండవాదం చేసేవాడిగా ఉండనేరడు. ఎలాగైతేనేం, ఒక సత్యమేమంటే ప్రభువే సమస్త ఆశీర్వాదాలకు కారకుడు. ఆయన అప్పుడు అంతే యిప్పుడు అంతే సుమా!

"న్యాయము," "నీతి," "సమాధానము," "నిబ్బరము," "నిమ్మళము" (16, 17 వచనాలు) అనునవి దేవుని యొక్క అనుగ్రహం వల్లనే లభిస్తాయి. ఈ విషయం 15వ వచనంలో కూడ చెప్పబడింది. Clyde Woods గారు యిలా అభిప్రాయపడుచున్నారు, "మెస్సీయా తరంలో సమాజం మారిపోవడం, యెషయా దినాలలో యూదా అనుభించినదానికి విభిన్నంగా ఉన్నది."[14] ప్రజలు శాంతి సమాధానాలతో విలసిల్లుతారు (18 వచనం).

19వ వచనం అర్థం చేసుకోవడం మహా కష్టం. ఎలావున్నప్పటికి మెస్సీయా యుగంలో శత్రువులు యింకా నిలిచేవుంటారు. ప్రభువు వారిని అడవుల్లోను పట్టణంలోను నిల్పియుంచుతాడు (10:18, 33; చూడు 24:10; 25:2; 26:5). ఇక్కడ సందర్భానుసారంగా చూస్తే తీర్పుకు సంబంధించిన వివరణవలెయున్నది. "వడగండ్లు" అనే మాట తీర్పును సూచిస్తుంది 28:2, 17 మరియు 30:30 చూడు. దేవుడు తన ప్రజలు తిరిగి వస్తున్నప్పుడు వారి శత్రువులను సంహరించడానికి దీన్ని వాడుకున్నాడు (నిర్గమకాండము 9:18-26). హగ్గయిలో చూచినట్లయితే వడగండ్లు దేవుని శిక్షలో ఒక భాగంగా గుర్తించదగును. ఎవరైతే "అపవిత్రమైన" "పనులు" చేస్తారో వారిపైకి శిక్ష దిగివస్తుంది (2:14, 17).

20వ వచనాన్ని 30:23-25తో పోల్చిచూడండి, ఎందుకంటే యిదే ఆలోచన యిక్కడ ప్రస్తావించబడింది. భూమి పుష్కలంగా పండుతుంది కాబట్టి పెంపుడు జంతువులు సైతం బాగా మేస్తాయి.

సూచనలు

[1]హిజ్కియా యిక్కడ వివరించబడ్డాడని John T. Willis, *Isaiah,* The Living Word Commentary on the Old Testament [Abilene, Tex.: ACU Press, 1980], 313) లో అన్నాడు. [2]John D. W. Watts అని ఈ వివరణను జ్ఞాన సాహిత్యం అని అన్నాడు (John D. W. Watts, *Isaiah 1-33,* Word Biblical Commentary [Waco, Tex.: Word Books, 1985], 410-11.) [3]H. C. Leupold, *Exposition of Isaiah: Chapters 1-39* (Grand Rapids, Mich.: Baker Book House, 1968), 497; see Samuel J. Schultz, *The Prophets Speak* (New York: Harper & Row, 1968), 109. [4]Jack P. Lewis, *The Major Prophets* (Henderson, Tenn.: Hester Publications, 1999). 50. Others favoring the messianic interpretation are Homer Hailey, *A Commentary on Isaiah* (Grands Rapids, Mich.: Baker Book House, 1985; reprint, Louisville, Ky.: Religious Supply, 1992), 268; James Burton Coffman, *The Major Prophets Isaiah* (Abilene, Tex.: ACU Press, 1990), 293; John N. Oswalt, *The Book of Isaiah, Chapters 1-39,* The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1986), 579; and Jim McGuiggan, *The Book of Isaiah,* Looking Into The Bible Series (Lubbock, Tex.: Montex Publishing Co., 1985), 167. See also J. Alec Motyer, *The Prophecy of Isaiah: An Introduction & Commentary* (Downers Grove, Ill.: InterVarsity Press, 1993), 257. [5]Hailey, 268. [6]Motyer, 257. [7]Ibid. [8]Ibid., 258. [9]R. Laird Harris, Gleason L. Archer, Jr., and Bruce K. Waltke, eds., *Theological Wordbook of the Old Testament* (Chicago: Moody Press, 1980), 2:554-55. [10]Francis Brown, S. R. Driver, and Charles A. Briggs, *A Hebrew and English Lexicon of the Old Testament with an Appendix Containing the Biblical Aramaic* (Oxford: Clarendon Press, 1968), 983.

[11]Edward J. Young, *The Book of Isaiah,* vol. 2, The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1969), 392-93. [12]Hailey, 273; Willis, 315; Leupold, 504. [13]Hailey మరియు యితరులు రెండవ భావాన్ని బలపరిచారు: Hailey, 274; Clyde M. Woods, *People's Old Testament Notes: Isaiah* (Henderson, Tenn.: Woods Publications, 2002). 138-39; Coffman, 295. [14]Woods, 139.

---

## వాక్యభాగాన్ని బోధించుట

ఎడ్డీ క్లోయర్

---

### ❖❖❖ నీతి ఎక్కడ ఏలుతుందో ❖❖❖
### (32 అధ్యాయం)

రాబోవుచున్న దేవుని తీర్పు మరియు రాబోవుచున్న ఆనందం, ఐశ్వర్యం, శాంతి సమాధానాల గురించి 32వ అధ్యాయం తిరిగి అల్లుతుంది. యూదా ప్రజల మంచి కార్యాలను బట్టి, నీతి విధానాల ద్వారా యూదాకు ఉజ్వల భవిష్యత్తు వేచియుంటుంది. త్వరలో రాబోవుతున్న తీర్పును గురించి తత్ఫలితాల గురించి యెషయా చెప్పినప్పటికి, దేవుని చిత్తానుసారంగా అదుపుచేయబడుచున్న సమాజంపై మన దృష్టియుంచుదాం. అలాంటి సమాజం యొక్క గుణలక్షణాలేమిటి?

*ఎక్కడైతే నీతి పరిపాలిస్తుందో, అక్కడ నాయకులు న్యాయంగా పరిపాలన చేస్తారు.* యెషయా యిలా అంటున్నాడు, "ఆలకించుడి, రాజు నీతినిబట్టి రాజ్యపరిపాలన చేయును అధికారులు న్యాయమునుబట్టి యేలుదురు" (1 వచనం). నీతి అనేది జీవితంలో ఎంతో మౌలికమైనది. అది అన్నిచోట్లా కనబడవలెను ఎందుచేతనంటే యితరులకు సేవలుచేసేవారిలో

ఈ లక్షణాలు ప్రస్ఫుటమైయుంటాయి. మన దేశానికి ఏం కావాలని దేవుడు కోరుచున్నాడు? తన మంచితనంతో నిండార నింపుకున్న ప్రజలను సమాజంలో పైస్థాయినుండి అట్టడుగు స్థాయివరకు ఉన్న ప్రజల కోసం ఆయన అన్వేషిస్తున్నాడు. ఆయన తన చిత్తానుసారంగా ఆ ప్రజలు నడవాలని దయా కరుణా కటక్షాలు వారు కనబర్చాలని దేశమంతా నీతి న్యాయాలతో విలసిల్లాలని దేవుడు కోరుకొనుచున్నాడు.

*ఎక్కడైతే నీతి పరిపాలనచేస్తుందో, అక్కడే యిక్కట్లతో ఉన్న ప్రజలకు ఆశ్రయం లభిస్తుంది.* నీతిమంతుడైన వ్యక్తి యితరులను గౌరవిస్తాడు, వారి అవసరాలు అక్కర్లపట్ల బాధ్యతకల్గి జీవిస్తాడు. ఎవరైనా అక్కరతో ఉన్న వారిని చూచి పట్టించుకోకుండ దాటి పోడు సుమా. యెషయా యిలా అంటున్నాడు, “మనుష్యుడు గాలికి మరుగైనచోటువలెను గాలివానకు చాటైన చోటువలెను ఉండును ఎండినచోట నీళ్లకాలువవలవలెను అలసట పుట్టించు దేశమున గొప్పబండ నీడవలెను ఉండును” (2 వచనం). దేవుని స్వభావ హృదయంగల వ్యక్తి, తన పొరుగువాడు గాలి ధుమారానికి కొట్టుకొనిపోతుంటే చూడలేడు, తుఫానులో చిక్కుకొనివుంటే చూడలేడు, ప్రచండ ఎండ వేడిలో కాలిపోతుంటే చూచి సహించలేడు.

*ఎక్కడైతే నీతి న్యాయాలు పరిపాలిస్తాయో అక్కడ అంతకుముందెన్నడు సత్యాన్ని చూడని వారు సైతం సత్యాన్ని క్రొత్తగా చూడగలరు.* యెషయా యిలా అంటున్నాడు, “చూచువారి కన్నులు మందముగా ఉండవు వినువారి చెవులు ఆలకించును చంచలుల మనస్సు జ్ఞానము గ్రహించును నత్తివారి నాలుక స్పష్టముగా మాటలాడును” (3, 4 వచనాలు). నీతి, సత్యాలు చెట్టాపట్టాలేసుకొని నడుస్తాయి. యిలాంటి వాతావరణంలో సత్యం అంగీకరించబడుతుంది ఏది సరైనదో దాన్ని చేయడానికి యిష్టపడినప్పుడు సత్యము తన సందేశంతో రంగప్రవేశం చేస్తుంది. సరే యింకా ఎవరైనా ఏదైనా చెప్పడానికి యిబ్బంది పడుచున్నట్లయితే వారు అన్ని సత్యలకంటే అతిశ్రేష్ఠమైన సత్యాన్ని బయలుపరుస్తారు, ఎందుకంటే యింతకు ముందుగానే అసలు సత్యాన్ని ఎరిగియున్నారు కాబట్టి.

*ఎక్కడైతే నీతిన్యాయాలు పరిపాలిస్తాయో అక్కవుండే ప్రజల్లో నిర్దిష్టమైన జీవిత విలువలు వారి హృదయాలలో చోటుచేసుకుంటాయి.* యెషయా యిలా అంటున్నాడు, “మూఢుడు ఇక ఘనుడని యెంచబడడు కపటి ఉదారుడనబడడు” (5 వచనం). ఎవరి హృదయంలో నీతి నివాసం చేస్తుందో వారు “మంచిని” చెడు అనిగాని “చెడును” మంచి అని గాని పిలువడానికి మనసొప్పదు. పాపం అనేది సమాజాన్ని తలక్రిందులు చేసింది. ఎందుకంటే దుష్టత్వాన్ని మెచ్చుకోవడం సత్యాన్ని తృణీకరించడం జరుగుతుంది. ఈ పాపం చేతిలో చిక్కుకున్న ప్రజలు మంచి సహించరు, చెడును ఆహ్వానిస్తారు. ఎప్పుడైతే దైవిక విలువలు ఎప్పుడు చలామణి అవుతాయో, సత్యం నీతి న్యాయాలవైపుకు మనుష్యుల మనస్సాక్షి పరుగులు తీస్తుంది.

ఎప్పుడైతే నీతి న్యాయాలు పరిపాలన చేస్తాయో శాంతి సమాధానాలు దేశంలో దేశ ప్రజల హృదయాల్లోను నిలిచియుంటుంది. యెషయా యిలా అంటున్నాడు, “నీతి సమాధానము కలుగజేయును నీతివలన నిత్యమును నిమ్మళము నిబ్బరము కలుగును అప్పుడు నా జనులు విశ్రమ స్థలమునందును ఆశ్రయ స్థానములయందును సుఖకరమైన నివాసముల యందును నివసించెదరు. అయినను అరణ్యము ధ్వంసమగునప్పుడు వడగండ్లు పడును” (17, 18 వచనాలు). సరైన జీవితం శాంతిని సమకూర్చుతుంది. అదిలేకుండ నిజమైన శాంతి అంటూ ఉండదు. లోకం యొక్క ఉద్దేశమేమంటే శాంతిని బాహ్యంగా

సంపాదించాల్సిందే, నాయకత్వపు శక్తి, కఠినమైన పరిపాలనవల్ల శక్తివంతమైన సైనిక సంపత్తివలన సంపాదించాలిసిందే అని తలస్తుంది కాని శాంతి అంతరంగికంగా మాత్రమే సాదించగలమని నిర్మొహమాటంగా చెబుతున్నాడు, అనగా హృదయాన్ని కేవలం దేవుని ఆధీనానికి పట్టించినట్లయితేనే. నీతి యుక్తమైన హృదయం నిజమైన శాంతి కలిగియుంటుంది. ఒక దైవికమైన వ్యక్తి దేవుని చిత్తానికి తన్నుతాను అప్పగించుకున్నాడు కాబట్టి అతనికి సంపూర్ణ శాంతి ఉంటుంది.

రాబోవు మెస్సీయను గురించి, ప్రతివారి హృదయంలో ఆయన నీతిన్యాయాలతో పరిపాలించడాన్ని గురించి ఈ గొప్ప అధ్యాయం ఎంతో వివరణాత్మకంగా చెప్పుచున్నది. ఆయన పరిపాలన ఎంతో ఘనంగా క్షేమాభివృద్ధిగా ఉంటుందో అన్న విషయాన్ని గూర్చి యెషయా వివరిస్తున్నాడు, ఆయన పరిపాలన నీతి నియమాలు న్యాయంగల పరిపాలకులతో కూడుకొని యుంటుంది. ఇతరులపట్ల జాలి కరుణలు చూపించబడతాయి. మెరుగైన న్యాయము మరియు శాంతి సమాధానాలు విలసిల్లుతాయి. అతడు ప్రత్యేకంగా మెస్సీయ పరిపాలన గురించి మాట్లడకపోయినప్పటికి దేవుని మార్గంలో పూర్తిగా నడిచే సమాజం ఎలావుంటుందో అనే సంగతిని గురించి యెషయా వివరిస్తున్నాడు, ఇక్కడ వాక్య భాగం అదేవిధంగా విశ్లేషించి వివరించబడినప్పటికి, దేవుడు తన ప్రజలు ఎలా ఉండాలంటూ వారిపట్ల తన హృదయ వాంఛను వ్యక్తపర్చుచున్నాడో మనం తప్పక గమనించాలని మన గమనాన్ని మళ్ళించుచున్నది. ఆ తర్వాత దేవుడే ప్రత్యక్షంగా మెస్సీయను మన మధ్యకు పంపించడంవలన తన కార్యాన్ని సంపూర్తి చేశాడు.

## ❖❖❖ నత్తిగా మాట్లాడేవాళ్ళు స్పష్టంగా మాట్లాడుచున్నారు ❖❖❖
## (32 అధ్యాయం)

రాబోవుచున్న నీతి రాజ్యాన్ని గురించి వర్ణిస్తూ యెషయా యిలా అంటున్నాడు, "చంచలుల మనస్సు జ్ఞానము గ్రహించును నత్తివారి నాలుక స్పష్టముగా మాటలాడును" (4 వచనం). ఈ ముందుగా చెప్పబడిన సూచన మెస్సీయ పరిపాలన గురించి సూచననిస్తుంది. లేదా, దేవుని ప్రజలు యొక్క నీతి న్యాయాల జీవితం గురించిన సాక్ష్యము ఎంతో చందోబద్ధంగా ఎంతో మనోహరంగా వివరించబడి ఉండచ్చు. బహుశ ఈ రెండు విధాలుగా దీన్ని గమనించడం సమంజసంగా ఉంటుంది. ఎందుకంటే ఈ వాక్య భాగంలో నీతి మాటలు గురించి ఎంతో సౌందర్యవంతంగా వివరణ ఇవ్వబడినది కాబట్టి.

నీతియు, సత్యము ఈ రెండు కలసి నివసిస్తాయి, అందువలన ఎవరైతే నీతిమంతులో వారు దేవుని సత్యాన్ని ఆహ్వానిస్తారు. ఎక్కడ నీతి ఉంటుందో "చూచువారి కన్నులు మందముగా ఉండవు వినువారి చెవులు ఆలకించును" (3 వచనం). నీతియుక్తమైన హృదయానికి సత్యము ఎంతో మనోహరంగా కలసిపోతుంది. ఎవరైతే సత్యాన్ని గతములో ఎన్నడు ఎరుగనప్పటికి అతడు దానిని వాంఛించినట్లయితే దేవుని సత్యాలు ఎంత అద్భుతమైనవి అన్న సత్యాన్ని ప్రేమతో స్వీకరించగలడు. అతడు దేవుని యొక్క నియమాలను గురించి అవి ఎంత గొప్పగా చెప్పబడినవో కనుగొనగలడు.

నత్తివారు తాము నేర్చుకున్న సత్యాన్ని ప్రకటించడానికి ఆత్రుత కనపరచుచుంటే ఇంకా

విశాలమైన సత్యాన్ని గమనించడానికి మనమాకర్షించబడుచున్నాము: “నత్తివారి నాలుక స్పష్టముగా మాటలాడును” (4బి వచనం). దేవుని యొక్క సందేశము అది ఎలా వ్యక్తం చేయబడినప్పటికి దాని ఫలితాలు ఎంతో గొప్పగా ఉంటాయి. సత్యము అనేది ఎంతో మహిమానితంగాను గంభీరంగాను ఉంటుంది. అది ఏ విధంగా చెప్పబడినప్పటికి లేదా, ఎవరు చెప్పినప్పటికి ఈ వాస్తవాన్ని బాగా ఆలోచించండి.

*మొదటిగా, సత్యము అనునది ఎంతో మనోహరంగా ఉంటుందని గమనించవచ్చు.* ఒక నత్తివాడు సహితము తన మనస్సులోనికి వచ్చిన సందేశాన్ని తెలియచేయటానికి ఎంతో ఉత్సాహాన్ని కనబరుస్తాడు. అంటే దేవుని పరిధిలోనికి వెళ్ళి తద్వారా అందుకున్న ఆశీర్వాదాలను గురించి ఎంతో ఉప్పొంగిపోతాడు. అతనికి అది అర్థం కానప్పటికి దాన్ని ఏదో విధంగా తెలియచేయటానికి నంగిగా మాట్లాడుతూ, తాను పొందిన ఆ పరలోక నిక్షేపాలను గురించి తెలియచేస్తాడు. దైవ సందేశాన్ని తెలియచేయాలనే ప్రయత్నములో తనకు నత్తి ఉన్నది అన్న సంగతిని కూడ మరచిపోతాడు.

*రెండవదిగా, సత్యాన్ని తెలియచేయడం ఎంతో అద్భుతంగా ఉంటుంది* ఒక నత్తి నాలుక కొద్దిగానే మాట్లాడినప్పటికి అది గొప్ప సత్యాన్ని తెలియచేసేదిగా ఉంటుంది. సంభాషణ చేయలేనివాడుకూడ ఒక అద్భుత సత్యాన్ని తెలుపుటకు సమర్థుడు అవుతాడు. అతడు మాట్లాడినప్పుడు అది తెలియచేయటానికి అతని పెదాలు గొప్పగా పనిచేస్తాయి, అది గొప్ప సత్యమని గ్రహించాలి.

*మూడవదిగా, సత్యము ఎవరి వద్ద నుంటే వారు గ్రహించుటకు వీలుపడుతుంది.* నత్తివాడు కొన్ని శక్తివంతమైన ఆణిముత్యాలను తెలియచేస్తాడు, “యేసు ప్రభువు,” “దేవుడు ఒక్కడే” లేదా “దేవుడు నన్ను ప్రేమిస్తున్నాడు” అనేవి కొద్ది మాటలైనప్పటికి అవి నిలిచి పోతాయి. ఇతరులు అతని యొక్క నంగి నంగి మాటలను గమిస్తూ అవి తెలియచేయటానికి ఎంత కష్టంగా ప్రయత్నిస్తున్నాడో ఇట్టే గ్రహించగలము. దేవుని యొక్క అద్భుతాలు అతని ప్రయత్నంలో ఇమిడి ఉన్నాయి. చిన్న పిల్లలు సైతం దేవుని యొక్కయు గంభీరమైన సత్యాలను వారి పెదాల ద్వారా బయలుపరుస్తారు. కీర్తనకారుడు కూడ బాలుర యొక్కయు చంటి పిల్లల యొక్కయు నోటనుండివచ్చే మాటల ద్వారా విమర్శకుల నోళ్ళను మూయిస్తాడు అని అంటున్నాడు (కీర్తనలు 8:2).

*నాల్గవదిగా, ఆ సత్యము మంటిపాత్రలద్వారా మోసుకొని పోబడుతుంది.* ఇక్కడ మనకొక విషయం ఏమని వెల్లడవుతుందంటే దేవుని సత్యాలు వెల్లడిచేయడానికి గొప్ప నిష్ణాతుడైన ప్రసంగీకుడు అవసరం లేదని, ఎప్పుడైతే ఈ వాస్తవాల విషయం మనం పూర్తిగా గ్రాహ్యం చేసుకుని వాటిద్వారా ప్రభావితం చేయబడతామో అప్పుడే పూర్తిగా అనుభవించినవారమవుతాము. ఇక ఎప్పుడైతే ఈ సత్యాలను యితరులకు కూడ తెలియజేయడానికి కంకణం కట్టుకుంటామో అప్పుడు ఏదో ఒక అద్భుతం జరుగుతుంది. ఈ గొప్ప వివేక సామర్థ్యాలు మెళకువలు మనం జీర్ణించుకొని యుంటామో అప్పుడు మనం దేవుని సత్యాలు యితరులతో పంచుకోవడానికి త్వరపడతాం. వాటిని విన్న వాళ్ళు ఎంతగానో ఆశీర్వదించబడతారు.

*ఐదవదిగా, దేవుని యొక్క గొప్ప సత్యాలను వెల్లడిచేయడానికి మనందరికి కావలసినంత సామర్థ్యం లేదు.* ఇంకొక విధంగా వివరించడానికి మనం నత్తి వాళ్ళము మాత్రమే సుమా.

దేవుని గురించి ఏం చెప్పవలసి ఉందో దానిని చెప్పడానికి కూడ మనకు కుదరడంలేదు. అసలు మనం చెప్పేదానికంటే అనుభవించిందే ఎక్కువ. భూమిని కంపింపజేసే సత్యాలను మనం గ్రాహ్యంచేసుకున్న వాటిని చెప్పాలంటే మనం ఏదో మాట్లాడతాంగాని అదికూడ నత్తి నాలుకగల వాళ్ళంగా తడబడుతుంటాం. ఏదైతేనేం మన హృదయ ఉద్దేశాలను దేవుడెంతగానో మెచ్చుకున్నాడన్న సంగతి మాత్రం మర్చిపోకండి. మనం అనుకున్నంత సామర్థ్యంగలవారం కాదని ఆయనకు బాగా తలుసు, మనం ఎంతో సమర్థవంతంగా ప్రయత్నాలు చేసిన అదంతా నత్తివాని నంగి మాటలవలనే ఉంటుంది. ఎలావున్నప్పటికి ఆయన మన ఆసక్తి గమనించి ఎంతో సంతోషిస్తున్నాడు కేవలం ఆయనను మహిమ పర్చడానికే మనం ప్రయత్నిస్తున్నామని కూడ ఆయనకు తెలుసు.

నత్తి నాలుక సత్యమును గూర్చి ఎలా మాట్లాడగలదో అనే విషయం క్రొత్త నిబంధనలో రెండు వచనాల్లో సంక్షిప్తంగా చెప్పబడింది:

> మావలన ఏదైన అయినట్లుగా ఆలోచించుటకు మాయంతట మేమే సమర్థులమని కాదు; మా సామర్థ్యము దేవునివలననే కలిగియున్నది (2 కొరింథీయులకు 3:5).

> మీరు ఆ కార్యమును ఇప్పుడు నెరవేర్చుడి. మొదట ఒకడు సిద్ధమైన మనస్సు కలిగియుంటే శక్తికి మించి కాదు గాని కలిమి కొలదియే యిచ్చినది ప్రీతికరమవును (2 కొరింథీయులకు 8:12).

---

## వాక్యభాగాన్ని వివరించుట

**నీల్ ప్రయర్**

---

### ❖❖❖ "ఒక రాజు నీతియుక్తంగా పరిపలిస్తాడు" ❖❖❖
### (32:1–8)

32వ అధ్యాయం రాజైన హిజ్కియాను సూచిస్తున్నదని కొంతమంది పండితులంటున్నారు. కొందరైతే అది మెస్సీయాను గురించి స్పష్టంగా వివరిస్తుందని అంటున్నారు (1–4 వచనాలు). ప్రజలు త్వరలో అర్థం చేసుకుంటారని ఈ వాక్య భాగం చెబుతుంది. త్వరలో ఒక మంచి రాజు లేస్తాడు, అన్ని పరిస్థితులు సరిచేస్తాడు.

6 మరియు 7 వచనాల్లో యెషయా మాట్లడుతున్న మనుష్యులు వారి మీద పరిపాలన చేసే వ్యక్తులు కాదని తెలియగలదు. ఇంకా అతడిలా ముగిస్తున్నాడు, "ఘనులు ఘనకార్యములు కల్పించుదురు వారు ఘనకార్యములనుబట్టి నిలుచుదురు" (8 వచనం).

### ❖❖❖ స్త్రీలకు ఒక సందేశము ❖❖❖
### (32:9–20)

యెషయా స్త్రీలను నిర్లక్ష్యం చేయలేదు. 9వ వచనం మొదలుకొని 14 వచనం వరకు వారికొక ప్రత్యేకమైన సందేశాన్ని యిస్తున్నాడు. మంచి రోజులు దొర్లిపోయాయి, వారు త్వరలో గోనెపట్ట కట్టుకోబోతున్నారు. అది అచ్చంగా జమ్ముతో చేయబడిన సూదిలాగ ఉంటుంది. ప్రజలు దుఃఖిస్తు ప్రలాపిస్తున్న సమయంలో వారు దాన్ని దుస్తుల క్రింద ధరించే

చిన్న జుబ్బాలుగా ధరిస్తారు.

ఎలాగైతేనేం ఒక రోజున పరిస్థితులన్ని సరౌతాయి. 17వ వచనంనుండి 20వ వచనంవరకు ఒక ఆహ్లాదకరమైన పరిస్థితి గురించి వివరించబడింది. నీటి మడుగుల దగ్గర విత్తడం అనేది శాంతి సమాధానాలకు, అభివృద్ధికి సూచనగా ఉన్నది. దండయాత్ర సమయంలో వ్యవసాయదారుడు తన పంటల సంగతి పట్టించుకొనడు. శత్రువు వచ్చిపడ్డప్పుడు తన పంటల సంగతి పట్టించుకొనడు. శత్రువు వచ్చినప్పుడు తన దగ్గరవున్న జంతువులను వాటి యజమాని దాచివేస్తాడు.